

మా చుట్టూ అడవి.

అక్కడికి మేం ఎక్కాల్సిన కొండ మరో వంద మీటర్ల ఎత్తుంటుంది. అంటే మరో అరగంటలో అక్కడికి చేరుకుంటాం.

అంతే! దానితో నాకు 'ఎలీషా' గొడవొదిలి పోతుంది. పక్కకి చూశాను, అమాయకంగా నాకూడా ప్రయాణం కట్టిన 'ఎలీషా'ని చూస్తే ఆ సమయానికి నాకు జాలి కలగలేదు. ఎలీషాని ఎలాగయినా చంపెయ్యాలి ... మరోగంటలో అయితే దీనికోసం నా మెదడు చాలా ప్లానులాలోచించింది. ఇప్పుడు నేనసలు పరచబోయేది అన్నింటిలోనూ నాకు నచ్చిన ప్లాన్.

ఎలీషాకు చూపులేదు...

అయితే అతని చూపంతా అతని వేళ్ళలో వుంది. అతని చేతివేళ్ళు అలవోకగా కదిలితే చాలు, ఆర్గాన్‌లో సంగీతం అమనై పూస్తుంది.

ఎలీషాకు చూపులేదన్న సానుభూతి, అతని ఆర్గాన్ పూయించే ఆమనిలో అనుభూతయి వాసంతిని, నా వాసంతిని సుడిగుండంలాగా లాగేసింది.

అసలా సంగతి గుర్తుకొస్తే చాలు, ఉన్మాదం నన్ను ఉప్పెనలాగా ఆవహిస్తుంది.

వాసంతీ నేనూ ఎన్ని సినిమాలు చూశాం, ఎన్ని షికార్లు చేశాం... 'ఎలీషా మ్యూజికల్ నైట్' వుంటే, తీసికెళ్ళి, పార్టీ అయిపోయినతర్వాత ఎలీషాని నా మిత్రుడిగా పరిచయం చేశాను వాసంతికి...

అదే నేను చేసిన తప్పయితే...

వాసంతి కోరుకునే అనుభూతి, అన్వేషణా, నాలో లేకపోవడమే నా పొరపాటయితే... యీ ప్రపంచంలో కళాకారుడు తప్ప ఎవరూ ప్రేమకి అర్హులు కారు...

అయినా నాకర్థం కాని విషయం ఒకటే.. ఆడదానికి అనుభూతి అన్వేషణా ఏమిటి... ఆవకాయ్...

ఎలీషాని చంపడంలో నా మెదడు ఆలోచించిన ప్లాను నాకే ఎంత అద్భుతంగా అనిపించిందంటే... అతడ్ని నా చేతులతో చంపను... అతనికి చూపులేదు కనుక మేం యిప్పుడెక్కుతున్న కొండలమీంచి, యిద్దరమే ఉన్నాం కనుక అమాంతం తోసేయొచ్చు. కానీ చేతులతో కంటే మెదడుతో చేస్తే పని నాకు సర్వదా సంతృప్తినిస్తుంది.

అందుకోసం నేనన్నాను...

"ఎలీషా మరో పావుగంటలో నేను చెప్పిన 'విండ్‌హిల్' చేరుకుంటాం."

ఎలీషా మాట్లాడలేదు.

"మరోసారి చెప్తున్నాను. అక్కడ ఆ కొండెక్కి నిలబడితే ఆ గాలికి మనిషి అమాంతం గాల్లోకి లేచిపోయి కొట్టుకుపోతాడు"

"యింపాజిబుల్" అన్నాడు ఎలీషాప్పటంగా.

అదీ... అదే నాక్కావలసింది. ఎలీషాకి చూపులేక పోవడంవలన నమ్మలేని నిజాలు చెప్తే తనని ఫూల్‌ని చేస్తున్నామనుకుంటాడు... కోపమొస్తుంది. రెచ్చిపోతాడు, ఏం చేయడానికీ వెనుకాడడు...

అది... తనకు చూపులేదన్న కాంప్లెక్స్...

"నేన్నమ్మను" అన్నాడు ఎలీషా.

"ఉంటే" ఎదుటి మనిషిని మెప్పడం తెలీదుగానీ రెచ్చగొట్టడం మాత్రం నాకు వెన్నతో పెట్టిన విద్య.

"నేనెక్కి నిలబడతానని చెప్పేనుగా" అన్నాడు విసుగ్గా.

"పడతావ్... కాదు కాదు ఎగిరి పోతావ్"

సరిగ్గా ఆ సమయానికి దూరంగా 'విండ్‌హిల్' కనిపించడం మొదలయ్యింది. ఎందుకో అది నాకు 'మృత్యువు కొండలా' అనిపించింది.

"ఎలీషా, అదిగో అదే విండ్‌హిల్" అన్నాను. నాలో ఉత్సాహం పొంగులు వారుతోంది.

మరో అయిదు నిమిషాలకి యిద్దరం విండ్‌హిల్ దగ్గరికి చేరుకున్నాం.

ఎత్తుగావున్న కొండకి యినపనిచ్చెన బిగించబడివుంది. నిచ్చెన పక్కగా అటూ యిటూ

# ఓ మెంటల్ ఛాలెంజ్

రెండు యినపకమ్మీలున్నాయి, పట్టుకోవడానికి వీలుగా.

"యీ కొండ ఆకారంలో ఎలా వుందీ" అన్నాడు ఎలీషా.

"ఒంటరిగా, నిటారుగా వుంది."

"చుట్టూ చెట్లున్నాయా"

"లేవు"

"దరిదాపుల్లో కొండలున్నాయా"

"మనం వున్నదే కొండమీద... దీనిమీద యీ విండ్‌హిల్ మరోకొండ. దీనికానుకుని కొండలయితే దరిదాపుల్లో ఏమీలేవు."

"యిక్కడ గాలి మామూలుగానే వున్నప్పుడూ, చుట్టూ ఎలాంటి చెట్లూ లేనప్పుడూ యీనిచ్చెనెక్కి నిలబడితే మనుషులు ఎగిరిపోయేంత గాలి ఎలా వీస్తుంది. యిప్పటికీ నీకు నమ్మకం లేదా..."

"నమ్మకం లేనిది నాక్కాదు, నీకు... ఎగిరిపోతానన్న భయంవలనే నేనెక్కనంటున్నాను..."

"అయితే నేనెక్కుతాను, యీ పక్క కమ్మీలు పట్టుకోకుండా. అని "కొండపైన ఎలా వుంది" అన్నాడు.

"చదునుగా వుంది, నలుగురయిదుగురు నిలబడడానికి చోటుంది".

"సరే నేనెక్కుతున్నాను."

"వద్దు ఎలీషా, నామాట విను, అసలే చూపులేదు. ఎగిరిపోతే కొండవెనుకున్న లోయలోకి జారిపోతావ్... వద్దు..."

ఇది ఎలీషాపట్ల ప్రేమ కాదు, అతడ్ని మరింత రెచ్చగొట్టే పద్ధతి...

ఎలీషా మాట్లాడలేదు... ఎక్కడం ప్రారంభించి అంతలోనే ఆగి,

"ముకుందం, ఈ మొత్తం మెట్లెన్నో లెక్క పెట్టి చెబుతావా" అన్నాడు.

లెక్క పెట్టి "నిభయ్" అన్నాను.

ఒక్కొక్క మెట్టూ లెక్కబెడుతూ ఎక్కడం ప్రారంభించాడు. నేను నిలబడిన చోట గాలి మామూలుగా వీస్తుంది. ఎలీషా అప్పుడే సగందూరం ఎక్కేసాడు. అతని కదలికల్లో ఎక్కడా మార్పులేదు. అంటే అక్కడ కూడా గాలి సాధారణంగా వుందన్నమాట...

అప్పుడు మొదలయింది నాలో అనుమానం...విండ్‌హిల్ గురించి... అందరూ చెప్పినట్టు, అక్కడ మనుషుల్ని లేపేసేంత గాలి లేకపోతే ఎలీషాని వదిలించుకోవడానికి వచ్చిన యిన్ని కిలోమీటర్ల దూరం వ్యర్థమయిపోతుందన్న ఆలోచన, నన్ను కొన్ని క్షణాలపాటూ స్థిమితంగా వుండనీలేదు.

పైకి చూసేను తలెత్తి...

ఎలీషా ఎక్కడానికి మరో అయిదు మెట్లు మాత్రం మిగిలివున్నాయి. అప్పటికీ అతను చాలా తాపీగా ఎక్కుతున్నాడు... నేను తలబాదుకున్నాను...

నాకు సంపూర్ణంగా నమ్మకం పోయింది...

అప్పుడనిపించింది. తుఫాను గాలి వీచినప్పుడు

కూడా చిన్న చిన్న రాళ్ళు కదలవే... అలాంటిది గాలి పీచి మనిషి ఎగిరిపోవడమా...

అసంభవం...

ఆఖరిమెట్టెక్కుతున్నాడు. నేను మరేలాంటి ఆశకూడా పెట్టుకోలేదు.

ఆఖరి మెట్టెక్కి ఎలీషా చదునుగావున్న ప్రదేశం మీదికి కాలి మోపాడు...

అంతే నాకదొక అద్భుత దృశ్యంలాగా... స్వప్నంలాగా అనిపించింది చేష్టలు దక్కి స్తబ్దంగా అలా మంచుకొండలా నిలబడిపోయాను... నా జీవితంలో అతి విచిత్రమయిన దృశ్యం, నేను చూసివుంటే అదే మొదటిదీ... ఆఖరిదీనూ...

పైకి చేరిన ఎలీషా, అమాంతం గాలిలోకి లేచి అలా తేలిపోతూ అటువైపున్న లోయలోకి, తెగిన గాలిపటంలాగా ఎగరడం చూసి నా శరీరం కొన్ని క్షణాలుపాటూ నా స్వాధీనం కోల్పోయింది.

*    *

అయితే ఈ విషయం ఏ విధంగా వాసంతికి చెప్పాలో నాకర్థం కాలేదు...

ఎంత తెలివిగా చెప్పాలంటే యీవార్తవిని వాసంతి డిప్రెషన్‌లోకి పోకూడదు... పోయి మళ్ళీ నాకు దూరం కాకూడదు.

నేను వూళ్ళోకి రావడం రావడం... వాసంతి యింటికి బయలుదేరాను.

యింటిముందు కారులేదు. స్కూటర్ లేకపోతే వాసంతి తండ్రి మాత్రమే లేరనీ, కారు లేకపోతే తల్లీతండ్రీ, యిద్దరూ ఉండరనీ నాకు కొండగుర్తు.

వాసంతి ఒంటరిగా వుంటే నాకు మరింత ప్రయోజనం... వీధిగేటు తెరిచాను.

యిల్లు నిశ్శబ్దంగా వుంది... తలుపులు తీసి వుండడంవలన కాలింగ్‌బెల్ మొట్టుకోకుండా లోపలికి ప్రవేశించేను... ఆ చనువు నాకుంది. లోపల చల్లగా ప్రశాంతంగా అనిపించింది.

అయితే ఆ ప్రశాంతత... (నా) వాసంతి యిల్లు అన్న భావనలోంచిగానీ, ఎలీషా-అడ్డుతొలగిపోయింది



బాబూ నీకో పది రూపాయలిస్తా కానీ కాస్త, ఈ ఉత్తరం తీసుకెళ్ళి మీ అక్కకిస్తావా? అడిగాడు రాజారావ్.

అలాగేనండీ యింకోపది కూడా యిస్తారా?

"ఎందుకు?"

"మా చెల్లెలుక్కూడా యిస్తా."

జె. ఉమామహేశ్వరరావు, పాలకొల్లు

అన్న సంతృప్తిమండిగానీ అయివుండాలి...

అప్పుడు వినిపించడం ప్రారంభించింది. లోపల ఎక్కడో పెరటి వైపునుండి సన్నగా ఆర్గాన్.

యీ కొన్ని రోజుల్లోనే యింతగా వేర్పుకుందన్న ఆలోచన... వాసంతిపట్ల కోపాన్ని పెంచింది నాకు.

అయితే యిప్పుడు ప్రదర్శించాల్సింది కోపం కాదు...

ఎలీషా పోయినందుకు సంతాపం... దానికోసం నా ముఖాన్ని సిద్ధం చేసేను.

వరుసగా ఒక్కోగదీ దాటుతోంటే నాకు తెలీకుండానే నా గుండె దడ హెచ్చింది.

పెరటివైపు వెళ్ళేసరికి అక్కడ వాసంతి కళ్ళు మూసుకుని ఆర్గాన్ వింటోంది. ఆమె కెదురుగా అటు తిరిగి వున్న యువకుడు ఆర్గాన్ ప్లే చేస్తుంటే వాసంతి అంత పారవశ్యం పొందడం నాకేం నచ్చలేదు. ఇంతలో అసంకల్పితంగా వాసంతి కళ్ళు తెరిచి, నన్ను చూసి.

"రా ముకుందం" అంటూ ఆమెపక్క కుర్చీ చూపించింది.

ఆర్గాన్ ఆపి అతను వెనక్కితిరిగేడు...

అంతే!

భయంతో నా నరాలు ఉండమట్టుకుపోయి,



తేడా

"అరే చిన్నా! ఈ ఉత్తరాన్ని మీ అక్కయ్యకిస్తే అయిదు రూపాయలిస్తా యిచ్చిరావూ" అన్నాడు ప్రేమానందం ప్రేమ లేఖనిస్తూ.

"ఆ శేఖర్ సాగర్ వాళ్ళు పదిరూపాయలిస్తారు నువ్వేంటి అయిదు రూపాయలే ఇస్తున్నావు?"

బి. శ్రీనివాస్ కుమార్, తాడూరు

స్థాణువై, నేలలోకి పాతిన యినప కమ్మీలాగా అలా చేష్టలుడిగి నిలబడిపోయాను...

అతను ఎలీషా...

"ఏంటి ముకుందం అలా చూస్తావ్..." అంటూ ఏదో అనబోతుంటే అప్రయత్నంగా, అనాలోచితంగా, అరవడం ప్రారంభించాను.

"దయ్యం దయ్యం"

"వాట్ ద హెల్ ఆర్యూటాకింగ్" వాసంతిలో అంతకోపం నేనెప్పుడూ చూడలేదు.

"ఎలీషా చచ్చిపోయాడు వాసంతీ, చచ్చిపోయాడు" అంటూ అరవడం ప్రారంభించాను....

రెండు క్షణాలు పాటూ నావంక తదేకంగా చూసి వాసంతి అంది... "నీకేమయినా పిచ్చా, వెర్రి, ఆర్యూ ఆల్‌రైట్"

"నిజం వాసంతీ, విండ్‌హిల్ మీంచి పడి ఎలీషా ఎగిరిపోయాడు, ఎగిరి లోయలోకి పడి చనిపోయాడు" అన్నాను.

"ఏంటది విండ్‌హిల్లా"

"విండ్‌హిల్లే... దానిమీదకెక్కితే అక్కడిగాలి మనుష్యుల్ని అమాంతం లేపేసి ఆ పక్కనున్న లోయలోకి తోసేస్తుంది.

వాసంతి నమ్మినట్టు లేదు.

"ఎక్కడుందది"


యీ ప్రశ్నకి నేను సరిగా సమాధానం చెప్పలేకపోయాను.

"అవును ఎక్కడుందది" అంటూ గొణుక్కున్నాను.

"యీ సంఘటన ఎప్పుడు జరిగిందన్నావు ముకుందం

"అయిదు రోజుల క్రితం అంటే ఆదివారం.... యీ సంఘటన జరిగిన వెంటనే అక్కడినుండి బయలుదేరితే యీరోజుకి యిక్కడికి చేరుకు...ను." అన్నాను గబగబా.

"మరి ఆదివారం నేను చర్చినుండి ...టే నువ్వు కనిపించావు, నువ్వే... మార్చుకుంటావని ఫాదర్‌కి చెప్పేనట కూడా.. నువ్వు చెప్పిన సంఘటన ఆదివారం జరిగితే ఆ





గొప్ప సలహా

ఓ లావుపాటి అమ్మాయి డాక్టర్‌గారి దగ్గిరి కొచ్చింది.

"సన్నగా కనపడాలంటే ఏం చేయాలి డాక్టర్" అడిగింది.

"మీకన్నా లావుగా ఉన్న వాళ్ళతో తిరగాలి" చెప్పాడు డాక్టర్.

పద్మశ్రీ, మాణిక్యారం

విండ్‌హిల్‌కి అంతకుముందు అయిదురోజుల క్రితమే బయలుదేరి వుండాలిగా నువ్వు... అంటే యీ పది రోజులనుండీ నాకు ఎలీషా కనిపించకుండా వుండాలి. కానీ ప్రతిరోజూ అతను నాకు ఆర్గావ్ చేర్పిస్తూనే వున్నాడే" అంటూ తర్కం లాగేసరికి నాకు కొన్ని క్షణాలూ అసలు ఏం జరిగిందో, జరుగుతుందో కూడా తెలీకుండా పోయింది.

ఎలీషా చప్పున లేచి విసవిసగా తడుముకుంటూ వెళ్ళిపోవడం మాత్రం తెలిసింది.

వాసంతి ఎలీషాని ఆపలేదు.

అతను దూరంగా వెళ్ళిపోయాడనుకున్న తర్వాత వాసంతి నా దగ్గిరికొచ్చి నా మెడచుట్టూ కాలర్ బిగించి...

"యూస్టుపిడ్" అంటూ బలంగా నా చెంప పగిలేట్టూ కొట్టింది.

"నాకు ఎలీషా పరిచయమవ్వడంగానీ, నేను ఎలీషాతో తిరగడంగానీ నీకిష్టం లేదని నాకు తెలుసు ముకుందం. కానీ నేను కోరుకునే ఫీలింగ్స్‌గానీ, ఆ సున్నితత్వంగానీ, ఆ స్పందనలుగానీ నీలో లేవు... నీన్నితో బతుకును పంచుకోలేను ముకుందం. కానీ యీ రోజు యింత దారుణంగా నీ మెదడు ఆలోచిస్తుందని నేనూహించలేదు... నీకిష్టంలేని ఎలీషాని ఎక్కడో 'వాస్తవంలో లేని విండ్‌హిల్' మీదకి తీసుకెళ్ళి చంపేసావన్న అబ్సెసివ్ ఫీలింగ్‌తో వున్నావంటే... అంత భ్రమనిన్ను నడిపించిందంటే... ఎలీషాని నిజంగా ఏదన్నా చేయడానికి కూడా వెనుకాడవని అర్థమవుతోంది. ఒక్కటి మాత్రం గుర్తుంచుకో ముకుందం...ఎలీషాని నా నుంచి భౌతికంగా వేరుచేసినా అతను నా మనసులో శాశ్వతంగా వుండిపోతాడు..."

అనేసి ఏమనుకుందో, ఏవూహ కెరటంలా ఆమెను తాకిందో అంతవరకూ బిగించి పట్టుకున్న నా కాలర్‌ని వదలించి చప్పున తన ముఖాన్ని అరచేతుల్లో దాచుకొని ఏడవడం ప్రారంభించింది.

నేను మాట్లాడలేదు. అప్పుడే నా మెదడు వాస్తవంలోకి జారడం మొదలయింది...

రోదిస్తూ ఆమె నా కాళ్ళమీదికి కుప్పలాగా కూలిపోయి వెక్కుతోంటే, ఆమె రెండు బాహువుల్నీ నా చేతుల్లోకి తీసుకుని ఆమె తలని నా గుండెకాన్చి లాలించాలన్న తీవ్రమయిన కోరికని బలవంతంగా నా అంతరాంతరాల్లో నొక్కేసి, వాసంతి వైపు చూశాను...

ఆమె అంటోంది..."ఎలీషాని ఏం చేయకు ముకుందం, ఆ గుడ్డివాడ్నేం చేయకు ప్లీజ్..."

అంతకంటే వేల సూదుల్ని ఒక్కసారిగా పొడిచి నా శరీరాన్ని తూట్లుతూట్లు చేస్తున్నా అంత బాధ కలిగేది కాదేమో...

నేను కదలలేదు... తుమ్మచెట్టులా అలా నిలబడిపోయాను. దూరంగా సూర్యుడు కొమ్మల సందుల్లోంచి జారిపోతున్నాడు...

పెరట్లో బూరుగుచెట్ల నీడలు బారుగా పరచుకుంటున్నాయి...

నేను కళ్ళు మూసుకున్నాను.

నా కొకటే అర్థంకావిది...

బ్రతుకంత విశాలమయిన వాస్తవాన్ని సముద్రంలాగా ముందు పరచి దాహం తీర్చుకోవడానికి గుక్కెడు - నీళ్ళు లేకుండా చేస్తాడే...

అసలు ఏమిటి ప్రేమంటే... కోరిక ఎందుకు మనిషిని పాదాక్రాంతం చేసుకుంటుంది...

కష్టాలలోనే మనిషికి ఆత్మచైతన్యం కలిగినట్టూ, యీ దుఃఖంలోంచి నాకు సత్యాన్వేషణ మొదలయింది...

వాసంతి యింకా ఏడుస్తూనే వుంది వెక్కిళ్ళమధ్య ఆమె మాటలు అస్పష్టంగా వినిపిస్తున్నాయి.

"ఎలీషాకావాలి, నాకు ఎలీషా కావాలి"

నాకు చెప్పాలనిపించింది.

నేను నువ్వనుకునేంత రాక్షసుడ్ని కాదు వాసంతీ... నేను కోరుకున్నదల్లా ఒక్కటే...

నీ కళ్ళు చెప్పే కావ్యాలూ, నీ పెదవులు నవ్వే చిర్నవ్వు నక్షత్రాలు మెరిసే సరస్సుల్లాంటి నీ కళ్ళూ, చిక్కుడు పూవుల చెక్కిళ్ళూ నావనుకున్నాను. పోతే నువ్వు ఒక్కనిమిషం నా ఎద లోతుల్లోకి మనసుపెట్టి చూస్తే తెలుసుకునేదానివేమో... నువ్వు లేదూ లేదూ అనే సున్నితత్వం... అయినా అది వుండాల్సింది నాలో కాదు వాసంతీ, నెతికే ఎదుటి మనిషిలో వుంటుంది...

నీ పల్చరప వెన్నెల్లో ఒరుసుకు పోయే నా స్వప్నాల అసత్యాల్ని నీ పెదవుల ముద్రల్లో నిద్రింప చేయాలనుకున్నాను...

అంటూ ఎన్నో గొంతువిప్పి చెప్పాలనిపించింది.

ఆషాఢ మేఘంలాగా నా కళ్ళతోపాటు గొంతూ తడిదేరి పోయింది.

నేనామె జీవితంనుండి బయటకు నడవడానికి ఉద్యుక్తుడినయ్యాను...

వాసంతి నా ఎదురుగానే వుంది...

వున్నా, ప్రేమను పొందడం... పొందక పోవడం మధ్యనున్న యోజనాల దూరం మమ్మల్ని వేరు చేస్తోంది.

★

